క్లుప్తంగా

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



ఇల్లంతకుంట: మండకేంద్రంలోని ప్యాక్స్ ఆవరణలో సొసైటీ చైర్మన్ రొండ్ల తిరుపతిరెడ్డి డైరెక్టర్లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సహకార సంఘాల పదవికాలం ఈనెల15న ముగియగా మరో ఆరునెలల పాటు పొడిగించడంపై హర్షం వ్యక్తంచేస్తూ క్షీరాభిషేకం చేశారు. సహకార సంఘం డైరెక్టర్లు నరసింహారెడ్డి, జె కొమురయ్య, సత్యం, సృజన్ రెడ్డి, నాయని నవీన్ రెడ్డి, లచ్చయ్య, నాయకులు నర్సయ్య, దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



చందుర్తి: మండలంలోని ఆశిరెడ్డిపల్లె అమ్లేట్ గ్రామం గొల్లపల్లిలో బీరప్ప కల్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చందుర్తి, సనుగుల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు అంచా రాంరెడ్డి, ముష్కు ముకుందరెడ్డి, వేములవాడ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రొండి రాజు, రుద్రంగి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్, పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామిలు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మూడోవ రోజు కల్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా వైభవంగా పట్నాలు వేశారు. ఒగ్గు కళా కారుల కథను భక్తులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

కోనరావుపేట: మండలంలోని సుద్దాలకు చెందిన పదో తరగతి విద్యార్థి అలువాల సాయితేజను బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్‌రావు సోమవారం సన్మానించారు. సుద్దాల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సాయితేజ ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోదీతో జరిగిన పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా విద్యార్థిని సన్మానించి అభినందించారు. బీజేపీ మండలాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ, నాయకులు సురేశ్, సుధాకర్, పర్శరాములు, మాజీ జెడ్పీటీసీ అన్నపూర్ణ, బీజేవైఎం అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

15 క్వింటాళ్ల బియ్యం వితరణ



స్వామివారి ప్రసాదం అందిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

రుద్రంగి: మహాశివరాత్రి సందర్భంగా మానాలలోని శ్రీ భవాని శంబులింగేశ్వర ఆలయంలో నిర్వహించే జాతర మహా అన్నదాన కార్యక్రమానికి హైదరాబాద్‌లో స్థిరపడిన మానాలకు చెందిన గుగులోతు ప్రకాశ్ 15 క్వింటాళ్ల బియ్యం వితరణగా అందించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు గుగులోతు ప్రకాశ్‌ను సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదం అందించారు. గుగులోతు ప్రకాశ్ తండ్రి బాసింగ్, మానాల నాయకులు తూమ్ జలపతి ఉన్నారు.

విద్యార్థులకు స్టడీచైర్లు అందజేత



స్టడీచైర్లు అందిస్తున్న దాతలు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లి హైస్కూల్ విద్యార్థులకు రూ.80వేల విలువైన స్టడీచైర్లను దాతలు అందజేశారు. గ్రామానికి చెందిన జంగ నర్సారెడ్డి రూ.50వేలు, సిర్రం రమేశ్ రూ.30వేలు అందించారు. వీటితో పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులు 30 మందికి స్టడీచైర్లు, పరీక్ష ప్యాడ్లు కొనుగోలు చేశారు. వీటిని పాఠశాలలో విద్యార్థులకు అందించారు. హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఎస్‌ఎంసీ మాజీ చైర్మన్ యూసుఫ్, మాజీ ఎంపీపీ దడిగల పర్శరాం రెడ్డి, దడిగల లక్ష్మారెడ్డి, దాతలు జంగ నర్సారెడ్డి, సిర్రం రమేశ్, గ్రామస్తులు కొండే దేవిరెడ్డి, కాసరవేణి ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ పందిరి కూల్చివేత

వీర్నపల్లి: మండలంలోని బంజేరులో సేవాలాల్ మహారాజ్ పందిరిని సెక్షన్ ఆఫీసర్ భూలక్ష్మి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కిరణ్ సోమవారం కూల్చారు. గిరిజన పెద్దలు మాట్లాడుతూ.. రెండేళ్లుగా సేవా లాల్ మహారాజ్ భోగ్ బండార్ అదే స్థలంలో నిర్వహిస్తున్నమన్నారు. ఈ విషయమై ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భూలక్ష్మిని వివరణ కోరగా అనుమతులు లేకుండా అడవిలో పందిరి వేసి పండుగ జరుపుకుంటున్నారన్న సమాచారంతో వెళ్లినట్లు తెలిపారు. అక్కడున్న మందిని మాత్రమే తీసివేశామన్నారు.





కళావిహీనంగా ప్రకృతి వనం..

కోనరావుపేట: మండలంలోని బావుసాయిపేట గ్రామంలో ప్రకృతి వనం కళావిహీనంగా మారింది. ప్రకృతి వనంలో పెరుగుతున్న చెట్ల కొమ్మలను నరికేయడంతో అవి మోడుగా మారాయి. అధికారులెవరూ పట్టించుకోకపోవడంతో పచ్చదనం కనిపించడం లేదు. దీనికి తోడు పల్లె ప్రకృతి వనానికి ప్రహరీ సైతం లేదు. సంబంధిత అధికారులు స్పందించి ప్రకృతి వనాన్ని హరితవనంగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- జీజేపీ..బీఆర్‌ఎస్ తోడుదొంగలు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు గల్లీలో కుస్తీపడుతూ.. ఢిల్లీలో దోస్తీ కడుతూ కుటిల రాజకీయాలు చేస్తున్నాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. సిరిసిల్ల పట్టణంలోని కే కన్వెన్షన్ హాల్‌లో మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విప్ శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. 50 మంది పట్టభద్రులకు ఒకరిని ఇన్‌చార్జిగా పెట్టుకుని ముందుకుపోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లో ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీ నెల మొదటి తేదీన కాంగ్రెస్ సర్కారు జీతాలు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

సమగ్ర ప్రణాళిక అమలు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు సమగ్ర ప్రణాళికను అమలుచేస్తూ ముందుకు పోదామని ఎమ్మెల్సీ సిరిసిల్ల నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి బల్మూరి వెంకట్ పేర్కొన్నారు. పార్టీ పెద్దల సూచనలతో పట్టభద్రులను కలిసి ఓట్లు పడేలా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి, సంగీతం శ్రీనివాస్, చొప్పదండి ప్రకాశ్, సూర దేవరాజు, కనిమెని చక్రధర్‌రెడ్డి, కాముని వనిత, గోనె ఎల్లప్ప, టోని, చందన పాల్గొన్నారు.

కాళేశ్వరం ఎప్పుడో ఖాళీ

- సిరిసిల్లకు ఎస్సారెస్పీ నీరు
- కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

ముస్తాబాద్: కాళేశ్వరం ఎప్పుడో ఖాళీ అయ్యిందని.. సిరిసిల్ల నియోజకవర్గానికి ఎస్‌ఆర్‌ఎస్పీలోని గోదావరి నీరు వస్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నామాపూర్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాడని విమర్శించారు. అన్నారం, సుందిళ్లడ్యామ్‌లు బీటలుపారిన విషయాన్ని నేషనల్ సేఫ్టీ డ్యామ్ అథారిటీ అధికారులు తేల్చిన విషయాన్ని బీఆర్‌ఎస్ నాయకులు మరచిపోయారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుల ద్వారా వచ్చే వరద కాలువలతో మిడ్‌మానేరు నిండిందన్నారు. ఆ నీటితోనే ఎగువ మానేరుకు, ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలాలకు నీరు అందిస్తున్నట్లు వివరించారు. అధికారం కోల్పోయిన కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి రాజిరెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అంజన్‌రావు, మాజీ జెడ్పీటీసీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి శిక్షణతో ఆర్థికాభివృద్ధి



ఎల్లారెడ్డిపేటలో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాజేష్

ఎల్లారెడ్డిపేట: స్వయం ఉపాధి శిక్షణతో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ది రాజేష్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రాజేశ్ అన్నారు. మండలకేంద్రంలో సోమవారం స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సర్ఫ్, ఫినైల్, సోఫెయిల్, వాసెలిన్, పెయిన్‌బామ్ లాంటి వాటిని తయారు చేయడంపై ఈ కేంద్రంలో మహిళలకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. చిన్న వ్యాపారం చేస్తూ ఆదాయం పెంచుకునేందుకు ఈవస్తువుల తయారీ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సేవాభారత్ సంస్థ ప్రతినిధి రాజు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాపోటీలు



ముస్తాబాద్: బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం సందర్భంగా ఆటల పోటీలను ముస్తాబాద్ జెడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో సోమవారం నిర్వహించారు. బాలికలు అన్నిరంగాల్లో రాణించేలా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో రాజిరెడ్డి అన్నారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు రవీందర్, పీఈటీ రాజశేఖర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశువైద్యశాల



వేములవాడరూరల్: మూగజీవాలకు వైద్యం అందించేందుకు ప్రతి మండలంలో పశువైద్యశాల ఉంటుంది. కానీ ఇక్కడ కొన్నేళ్ల నుంచి ఈ భవనంలోనే పశువులకు వైద్యం అందించారు. ప్రస్తుతం ఆ భవనం కూడా శిథిలావస్థకు చేరగా పాఠశాల ఆవరణంలోని ఓ గదిలో పశువులకు వైద్యం అందిస్తున్నారు. వేములవాడ మున్సిపల్ పరిధి శాత్రాజుపల్లిలో దాదాపు వందేళ్ల క్రితం రజాకార్లు ఈ భవనాన్ని నిర్మించి పోలీస్‌స్టేషన్‌కు ఉపయోగించుకున్నారు. అనంతరం పశువైద్యశాల కోసం కేటాయించారు. ఇప్పుడు శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారింది. అదే ప్రాంతంలో నూతన భవనాన్ని నిర్మించేందుకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఇప్పటివరకు నిధులు మంజూరుకాలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం నూతన భవనం కోసం నిధులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు

సిరిసిల్లక్రైం: నేరాలు నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూరులో సోమవారం మీకోసం పోలీస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌చేసి ఓటీపీ అడిగితే చెప్పవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే వెంటనే వివరాలను పోలీస్‌స్టేషన్‌లో అందించాలన్నారు.

నరేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



బోయినపల్లి: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డికి మద్దతుగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని విలాసాగర్‌లో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనిల్ మాట్లాడుతూ నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యంగా ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు సాగరం కనుకయ్య, ఎండీ.హుస్సేన్, దయ్యాల రాజశేఖర్, పైండ్ల అనిల్, సంపత్‌రావు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అభినందన

ఇల్లంతకుంట: జిల్లాకేంద్రంలో నిర్వహించిన కుంగ్‌ఫూ పోటీల్లో మండలంలోని అనంతారం హైస్కూల్ విద్యార్థి సీహెచ్ రసన్యకు బంగారు పతకం, జై వర్షిత, పి మౌనిక రజతం, సీహెచ్ తేజస్విని కాంస్యం పతకాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ తెలిపారు. విద్యార్థులను సోమవారం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్లు తదితరులున్నారు.

ఆర్టీసీ బస్సు అడ్డగింత



బద్దెనపల్లిలో రోడ్డుపై నిలిపిన బస్సు

తంగళ్లపల్లి: మండలంలోని నేరెళ్ల గ్రామం గుండా సిద్దిపేట నుంచి వేములవాడకు వెళ్తున్న బస్సును సోమవారం మధ్యాహ్నం బద్దెనపల్లిలో గ్రామస్తులు అడ్డుకున్నారు. నేరెళ్ల నుంచి వెళ్తున్న బస్సు బైక్‌ను ఢీకొనడంతో ఇద్దరు కిందపడిపోయారు. అయినా బస్సును నిలపకుండా వెళ్లడంతో విషయం తెలుసుకున్న బద్దెనపల్లి గ్రామస్తులు బస్సును అడ్డగించారు. ఈ విషయంపై సాక్షి వివరణ కోరగా తమకు ఫిర్యాదు అందలేదని తంగళ్లపల్లి ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

సరైన వ్యక్తిని ఎన్నుకోండి

సిరిసిల్లకల్చరల్: పట్టభద్రుల ఎమ్మెల్సీగా సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని స్వతంత్ర అభ్యర్థి కొమ్మిరెడ్డి మహేశ్ అన్నారు. సోమవారం పట్టణంలోని గ్రంథాలయంలో పట్టభద్రులు, నిరుద్యోగులను కలిసి మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థిగా తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపెల్లిలో ఆదివారం నిర్వహించిన బాల బాలికల సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో బాలికల విభాగంలో ఇల్లంతకుంట మోడల్ స్కూల్ విద్యార్థినులు ప్రథమ స్థానంలో బహుమతి సాధించారు. పోటీల్లో 26 బాలుర జట్లు, 18 బాలికల జట్లు పాల్గొన్నాయి. బాలుర విభాగంలో బోయినపల్లి మండలం జట్టు ప్రథమ, ఇల్లంతకుంట ద్వితీయ స్థానంలో నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. బాలికల విభాగంలో ఇల్లంతకుంట మోడల్ స్కూల్ విద్యార్థినులు, ప్రథమ, సిరిసిల్ల ద్వితీయ స్థానంలో నిలిచాయి. ఈసందర్భంగా డాక్టర్లు శరత్ కుమార్, తమ్మిడిశెట్టి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ముసుకు మల్లారెడ్డి, సింగారపు తిరుపతి మాట్లాడారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారు ఈనెల 20న జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సీహెచ్ సంపత్ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు సానబాబు, రవీందర్‌రావు, సంతోష్, నరేశ్, ప్రభాకర్, మామిడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల: చందుర్తి మండలం మూడపల్లి, వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామాల మధ్య మారుతీ రైస్ మిల్లు వద్ద విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. పుల్కం దేవయ్య పొలానికి సమీపంలో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. ఎవరైనా అటు వైపు పరధ్యానంగా వెళ్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా సెస్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మిడిల్ పోల్ వేసి ప్రమాదం జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
సెస్ ఏఈఈ, చందుర్తి. సెల్ నంబరు: 94408 14077

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ తనిఖీ



ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

తంగళ్లపల్లి: ప్రభుత్వ కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని మైనారిటీ సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిలోని బియ్యం, కూరగాయలు, పండ్లు, కోడిగుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందించే తాగునీటిని పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు ఆహారం అందించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. పరీక్షల దృష్ట్యా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధచూపి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రూసా ఫాతిమా, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



వేములవాడ రూరల్ : హన్మాజిపేటలో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఎల్లారెడ్డిపేట : అల్మాస్‌పూర్ కాలువలో కేసీఆర్ కటౌట్‌కు జలాభిషేకం

వేములవాడఅర్బన్: మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణం, మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాజన్న ఆలయంలో కోడె మొక్కులు చెల్లించారు. ఆలయం ముందు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. మండల నాయకులు అగ్రహారం ఆంజన్న ఆలయం ముందు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేటలోని మార్కండేయ ఆలయంలో బీఆర్‌ఎస్ నాయకులు మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేశారు. అనంతరం పద్మశాలీ సంఘం చేనేత కార్మికులకు పండ్లు పంపిణీ చేసి పల్లె దవాఖాన ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్ శివారులోని మల్కపేట రిజర్వాయర్ కాలువనుంచి రైతుల పంట పొలాలకు వెళ్లే నీటి కాలువలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాలువల వెంట పారుతున్న సాగునీటితో కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు జలాభిషేకం చేశారు. అంతకు ముందు సాయిబాబా ఆలయంలో పూజలు చేశారు. పేదలకు అన్నదానం, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, నాయకులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలకేంద్రంతో పాటు సుద్దాలలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, పాల్గొన్నారు. పల్లిమక్తకు చెందిన రహీమ్ రక్తదానం చేశాడు.

బోయినపల్లి: మండలకేంద్రంతో పాటు, నీలోజిపల్లి, విలాసాగర్ తదితర గ్రామాల్లో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్‌ఎస్ నాయకులు నిర్వహించారు. బోయినపల్లిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కేక్ కట్ చేసి నాయకులతో మొక్కలు నాటారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, శంకర్, తదితరులు ఉన్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని శ్రీలక్ష్మి నరసింహాస్వామి ఆలయంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు పడిగెల మానస, దేవదాస్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా మాజీ జెడ్పీటీసీ గుగులోత్ కళావతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడుగు మల్లేశం, నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు ముస్తాబాద్‌లోని శ్రీశివకేశవుల ఆలయం, అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తెలంగాణచౌక్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ జనగామ శరత్‌రావు, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట మండలంలో

గంభీరావుపేట మండలంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రుద్రంగి: రుద్రంగిలో బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. ఇందిరాచౌక్‌లో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల, గ్రామ అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, దయ్యాల కమలాకర్, రుద్రంగి మాజీ ఎంపీపీ గంగం స్వరూపారాణి, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్‌చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, జిల్లా జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు, తదితరులు పాల్గొన్నారు.

నియామకం

వేములవాడఅర్బన్: వేములవాడ అఖిల భారత శ్రీ రాజరాజేశ్వరి రేణుకా ఎల్లమ్మ గౌడ నిత్యాన్నదాన సత్ర భవన్ ట్రస్ట్ శాశ్వత డైరెక్టర్‌గా విశ్వేశ్వరయ్యగౌడ్‌ను నియమించారు. నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు మహంకాళి శ్రీనివాస్‌గౌడ్ నియామకపత్రం అందించినట్లు పేర్కొన్నారు.